ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, జూలై 16, 2007

12 వ శా. స. XI స. వాల్యూం -- VII నంబరు --1

శక సంవత్సరము - 1929, ఆషాఢం - 25

## MONDAY, THE 16th JULY, 2007

**12 L.A. XI S. VOL-- VII No. - 1**

**25 - Ashadh, 1929 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదకొండవ సమావేశము : మొదటి రోజు )
సోమవారము, జూలై 16, 2007
సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

**1.** సంతాప ప్రతిపాదన
భారత మాజీ ప్రధాన మంత్రి శ్రీ చంద్రశేఖర్‌గారి మృతి పట్ల

&&&&&&&&&

(The House commenced with National Anthem)

## సంతాప ప్రతిపాదన

## భారత మాజీ ప్రధాన మంత్రి శ్రీ చంద్రశేఖర్ గారి మృతి పట్ల

MR. SPEAKER: Now, Condolence Motion - Chief Minister garu.

**డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి:** అధ్యక్షా, ఇవ్వాళ భారత మాజీ ప్రధాని శ్రీ చంద్రశేఖర్ గారి మృతి పట్ల సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సిన పరిస్థితి వచ్చినందుకు చింతిస్తున్నాము. అధ్యక్షా, I place the following Condolence Motion for the House to be adopted:

> "That this House places on record its deep sense of sorrow at the demise of Sri Chandra Shekar, former Prime Minister of India and conveys its deep sense of sympathy to the members of bereaved family."

అధ్యక్షా, మాజీ ప్రధాన మంత్రి, ప్రముఖ పార్లమెంటేరియన్ శ్రీ చంద్ర శేఖర్ జూలై 8వ తారీఖు ఉదయం 8 గంటల 45 నిమిషాలకు తుది శ్వాస విడిచారు. ఆయన మరణించినప్పుడు ఆయన వయసు 80 సంవత్సరాలు. ఆయనకు ఇద్దరు కుమారులున్నారు. శ్రీ చంద్ర శేఖర్ గారు కొంత కాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. 1927 జూలై 1న తూర్పు ఉత్తర ప్రదేశ్‌లోని బలియాలో వున్న ఇబ్రహీంపట్టిలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. చంద్రశేఖర్ గారు దేశ ప్రధానిగా అత్యున్నత స్థాయికి ఎదిగారు. ఏ ఒక్క రోజూ ప్రజా ప్రతినిధిగా కాకుండా మరేయితర రాజకీయమైన పదవిలో లేకుండా ఒకేసారి దేశ ప్రధానిగా ఎదిగిన వ్యక్తి శ్రీ చంద్రశేఖర్ గారు. 1990వ సంవత్సరం నవంబర్ 10 తేదీన రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మన దేశానికి 11వ ప్రధాన మంత్రిగా మైనారిటీ ప్రభుత్వాన్ని స్థాపించారు చంద్రశేఖర్ గారు. మొత్తం 8 సార్లు లోక్‌సభ సభ్యునిగా, ఒకసారి రాజ్యసభ సభ్యునిగా ఆయన సేవలు అందించారు. తాను నమ్మిన సోషలిస్ట్ సిద్ధాంతాల కోసం శ్రీ చంద్ర శేఖర్ గారు అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి. పార్లమెంటరీ సాంప్రదాయాలను పాటించే విషయంలో ఆయన చాలామందికి రోల్‌మోడల్ అనిపించుకున్నారు. మనసా, వాచా, కర్మణా నిజమైన లౌకికవాదిని నేను అని తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో చాలా గట్టిగా అనిపించుకున్న వ్యక్తి శ్రీ చంద్రశేఖర్ గారు. బడుగు ప్రజల కోసం సాంఘికంగా మార్పును ఆశిస్తూ ప్రజలకు ఫలితాలను అందించగల సోషలిస్ట్ విధానాన్ని అమలులోకి తేవాలని బాగా తపించేవారాయన. మరణం మనిషిని ప్రజల నుంచి వేరు చేయలేదనే సత్యం శ్రీ చంద్ర శేఖర్ పట్ల అక్షరాలా వర్తిస్తుంది. ఆయన మృతి చెందినప్పటికీ ఆయన యంగ్‌టర్క్‌గా కాంగ్రెస్ యువతరం పైన వేసిన ముద్ర , పరిణతి చెందిన పార్లమెంటేరియన్‌గా వివిధ రాజకీయ పక్షాల వారిపై చూపిన ప్రభావం ఎప్పటికీ చెరిగిపోవు. ఆయన విద్యార్థి దశ నుంచే ఒక ఫైర్ బ్రాండ్ రాజకీయవాదిగా పేరు సంపాదించుకున్నారు. తొలి నుంచి ఆయన సస్కరణ వాది, అభ్యుదయవాది. ఉజ్వల దేశ భవిష్యత్తు పట్ల విశ్వాసం సడలని ఆశావాది ఆయన. 60వ దశకం చివరిలో చంద్ర శేఖర్ లాంటి చైతన్యం గల యువతరం స్ఫూర్తితోనే శ్రీమతి ఇందిరా గాంధి అనేక చరిత్రాత్మక సంస్కరణలతో పేదరిక నిర్మూలనకు, ప్రజాస్వామ్య సామ్యవాదానికి గట్టి బాటలు వేయగలిగారు. శ్రీ చంద్ర శేఖర్ గారి ఆధ్వర్యంలో యంగ్ టర్క్స్‌గా కొంతమంది పార్లమెంటేరియన్స్ దేశానికి దశ, దిశ నిర్దేశించే విషయంలో చాలా ఉపయోగపడ్డారు. పేద ప్రజల సంక్షేమం పట్ల పూర్తిగా మొగ్గు చూపడమే ఈ యంగ్ టర్క్స్ యొక్క ముఖ్య ఉద్దేశమని చంద్రశేఖర్ గారు అనేవారు. చంద్రశేఖర్ గారు ముఖ్యంగా నిర్మాణాత్మక కార్యక్రమాలు అంటే శ్రద్ధ చూపించేవారు. పేదలకు భూముల

పంపిణీ విషయంలో వినోబా భావే చూపిన చొరవ ఆయన మీద గట్టి ప్రభావాన్ని చూపించింది. తన బలియా నియోజకవర్గంలోని బోర్సిలో ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి జీవితాంతందాకా నిర్మాణాత్మక కార్యక్రమాలు చేశారు. ఆయన మొత్తం భారత దేశం అంతా జరిపిన పాదయాత్ర మరువలేనిది. దక్షిణ భారతదేశంలో కూడా ఇప్పటికీ ఆయన చేసిన పాదయాత్రలు గుర్తుంచుకున్న వారు చాలా మంది వున్నారు. 1971లో ఇందిరాగాంధి సాటిలేని జాతి నేతగా ఆవిర్భవించడానికి అభ్యుదయవాది చంద్రశేఖర్ యొక్క మద్ధతు మరువలేనిది. 1971వ సంవత్సరం నుంచి ఇది ఒక చరిత్రాత్మక ఘట్టంగా భారత చరిత్రనే మలుపు తిప్పింది. అలహాబాదు విశ్వ విద్యాలయం నుంచి రాజకీయ శాస్త్రంలో ఎమ్.ఎ. పట్టా పొందిన చంద్ర శేఖర్ ఆచార్య నరేంద్ర దేవ్ ప్రభావంతో సోషలిస్ట్‌గా రాజ్యసభలో అడుగుపెట్టారు. అశోక్ మెహతా ప్రణాళికా వ్యూహానికి ఆకర్షితుడై కాంగ్రెస్‌లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీకి ఒక కొత్త రూపును అందించారు. సోషలిస్ట్‌భావాలు కాంగ్రెస్‌లో మరింత పెంపొందించడానికి మరింత బాగా కృషి చేశారు. చంద్రశేఖర్ లేని లోటు అంత సులభంగా భర్తీ కానిది. ప్రజా జీవితంలో ఒక మహనీయుణ్ణి కోల్పోయాము. చంద్ర శేఖర్ గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఈ శాసన సభ యొక్క ప్రగాఢమైన సంతాపాన్ని తెలపాలని కోరుతూ ముగిస్తున్నాను.

**శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు(కుప్పం):** అధ్యక్షా, పదవుల వల్ల కొంతమంది నాయకులకు పేరు ప్రఖ్యాతులొస్తే ఎలాంటి పదవులు పెద్దగా లేకపోయినా ప్రజల హృదయాలలో శాశ్వతంగా కొంతమంది వుంటారు. ఆకోవకు చెందినవారే చంద్రశేఖర్ గారు. ఈ యన 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన ప్రధానిగా పని చేసింది కేవలం ఏడు నెలలు మాత్రం. అంతేగాకుండా మంత్రిగా పనిచేయకుండా ఆయన ప్రధాన మంత్రి అయ్యారు. అదేవిధంగా గడచిన రెండు, మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో, ముఖ్యంగా క్యాన్సర్‌తో ఆయన బాధ పడుతూ జూలై 8వ తేదీ, 2007న వారు చనిపోవడం జరిగింది. ఆయన జీవితం మొత్తం ఉన్నత విలువల కోసం కృషి చేశారు. ప్రజా ఉద్యమాలను వినూత్న పంథాలో నిర్వహించి సామాన్య ప్రజలలో కూడా గొప్ప చైతన్యాన్ని నింపిన వ్యక్తి చంద్ర శేఖర్ గారు. ఒక మారుమూల గ్రామంలో ఆయన పుట్టడం, ఆ విధంగా బలియా జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఇబ్రహీంపట్టి అనే గ్రామంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాలంటే ఎక్కువ ఇంటరెస్ట్ చూపించారు. ఆ విధంగా సోషలిస్ట్ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటూ ఆచార్య నరేంద్ర దేవ్ ప్రభావంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు.
ఉ.10.10.

అదే మాదిరిగా బలియా జిల్లా ప్రజా సోషలిస్టు పార్టీకి సెక్రటరీగా ఒక ఏడాది పని చేసి రాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ జాయింట్ సెక్రటరీగా, ఆ తర్వాత జనరల్ సెక్రటరీగా ఎంపికయ్యారు. మొట్టమొదటిసారిగా 1962 లో ఆయన రాజ్యసభకు ఎంపిక కావడం జరిగింది. అశోక్ మెహతా కాంగ్రెస్ పార్టీలో వుంటూ ప్రోత్సహిస్తే చంద్రశేఖర్‌గారు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరడం, అదే విధంగా పార్లమెంటరీ పార్టీకి జనరల్ సెక్రటరీ కూడా అయ్యారు. కృష్ణకాంత్, చంద్రశేఖర్, మోహన్‌దారీయా వీళ్లందరూ కలిసి యంగ్ టర్క్స్‌గా, ఒక ప్రెషర్ గ్రూపుగా ఉంటూ ఎప్పటికపుడు ముందుకు పోయారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నడూ రాజీ పడని వ్యక్తి అని చెప్పడానికి ఇది ఒక మంచి ఉదాహరణ . అదేమంటే – 1971 లో సిమ్లాలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యుల ఎంపిక జరిగింది. ఆనాడు ఇందిరాగాంధీగారు కొన్ని నేమ్స్ ఫైనలైజ్ చేసి వారినే ఎంపిక చేయంటే, దాన్ని కాదని ఆయన పోటీలో నిలబడి అతి పెద్ద మెజారిటీతో గెలవడం, ఆవిధంగా తాను నమ్మిన సిద్ధాంతాలు ఏవైతే వున్నాయో వాటి కోసం ఆయన ఎప్పటికపుడు ముందుకు పోతూ వచ్చారు.

అదే మాదిరిగా సైకో ఫాన్సీ గానీ, వ్యక్తి పూజను గానీ ఆయన ఎప్పుడూ కూడా ప్రోత్సహించిన వ్యక్తి కాదు. ఆవిధంగా ఆయన ముందుకు పోయారు.

1977 జూన్‌లో దేశంలో ఎమర్జెన్సీ విధించినపుడు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కూడా ఆయన దాన్ని తీవ్రంగా విభేదించారు, వ్యతిరేకించారు. మీసా చట్టం క్రింద అరెస్ట్ అయ్యారు, జైలులో కూడా ఉన్నారు. ఆవిధంగా జైలులో వుంటూనే, జైలు నుంచే 'మేరీ జైల్ డైరీ ' అనే పుస్తకాన్ని రాశారు. 'యంగ్ ఇండియన్' అనే పత్రికను స్వయంగా నడిపి అందులో వారు సంపాదకీయం కూడా చేస్తే దానికి చాలా స్పందన వచ్చింది. అది అయిన తర్వాత ' సంపూర్ణ విప్లవం ' పేరుతో జయప్రకాశ్ నారాయణ్ ఇచ్చిన పిలుపును అందుకుని ఆయన ముందుకు పోవడం, జనతాపార్టీ ప్రెసిడెంట్ కావడం జరిగింది. అదే మాదిరిగా ప్రజలలో చైతన్యం తేవడానికి, సమైక్యత పెంచడానికి 1983 జనవరి 6 నుంచి జూన్ 25, 1983 వరకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4260 కిలోమీటర్లు పాద యాత్ర చేశారు. అది ఆ రోజుల్లో ఒక సంచలనం సృష్టించింది. వి.పి. సింగ్ తర్వాత ఆయన 1990 నవంబర్ నుంచి 1991 జూన్ వరకు అంటే ఏడు నెలలు మాత్రమే ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆరోజు కూడా మనందరికీ జ్ఞాపకం ఉం డే ఉంటుంది. చాలా చిన్న కారణాల వల్ల ఆయన ప్రధానమంత్రిగా ఉండకుండా సపోర్టు విత్‌డ్రా చేయడం జరిగింది. ఆయన రాజీనామా చేసిన రోజు కూడా నేరుగా పాదయాత్ర చేసుకుంటూ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ప్రెసిడెంటుకు తన రిసిగ్నేషన్‌ను సబ్‌మిట్ చేసి, ఆత్మగౌరవాన్ని చాటుకున్న వ్యక్తి ఆయన.

1983 నుంచి యన్.టి. రామారావుగారు ప్రతిపక్ష పార్టీలన్నింటినీ ఐకమత్యం చేసినపుడు అందులోకి ఆయన కూడా రావడం జరిగింది. అనేక కన్‌క్లేవ్స్‌లో ఆయన భాగస్వాములయ్యారు. ఆగస్ట్, 1984 లో ప్రజాస్వామ్యాన్ని కాలరాచినప్పుడు ఆరోజు వచ్చిన ' సేవ్ డెమోక్రసీ ' ఉద్యమంలో కూడా ఆయన ముందున్నారు. ఆవిధంగా ఒక నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజాస్వామ్య విలువలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం ముందుకు పోయిన వ్యక్తి ఆయన . ఆయన ఎనిమిది సార్లు బాలియా లోక్‌సభ స్థానానికి ఎంపికయ్యారు. 1984 లో మాత్రం ఆయన ఒకసారి ఓడిపోవడం జరిగింది. ఈవిధంగా ఆయన జీవితం చూస్తే చాలా వరకు ఆదర్శంగా వున్న వ్యక్తి. 1995 లో ఆయనకు అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు ఇవ్వడం జరిగింది. కొంతమంది అధికారంలో ఉన్నపుడు రాణిస్తే, అధికారం లేకపోయినా నిరంతరమూ ప్రజల కోసం పోరాడి, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి చంద్రశేఖర్‌గారు. ఏదేమైనా కడపటి రోజుల్లో ఆయన క్యాన్సర్‌తో చాలా బాధపడుతున్నపుడు నేను వెళ్లి కలిశాను, అప్పుడు కూడా ఆయన దేశం గురించే మాట్లాడారు తప్ప ఇంకొక విధంగా మాట్లాడలేకపోయారు. వారి మరణం ఈ దేశానికి తీరని లోటు . వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ జి. విజయరామారావు(ఘన్‌పూర్) ః స్పీకర్ సార్, మాజీ ప్రధాని, కీర్తిశేషులు చంద్రశేఖర్‌గారి జీవితం భారతదేశంలో ఉన్న నేటి రాజకీయ పార్టీలలో కొనసాగుతున్న అనేక యువ నాయకులకు ఒక ఆదర్శం . ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కొరకు నిరంతరంగా పరితపించిన మహానాయకుడు ఆయన . ఏనాడు కూడా పదవి కొరకు పదవీ వ్యామోహాన్ని దరిచేరనీయని నిరాడంబరుడు. రాజకీయాలలో వ్యక్తి పూజను నిర్ద్వంద్వంగా వ్యతిరేకించి తిరుగుబాటు చేసినటువంటి మహానేత చంద్రశేఖర్‌గారు. స్వేచ్ఛావాదానికి, నిర్భీతికి వారి జీవితం ఒక ప్రతీక లాంటిది. ఆగ్రహాన్ని, ఆదర్శాన్ని మూర్తీభవించినట్లుగా చూపించగలిగినటువంటి

నాయకుడాయన. రాజకీయ జీవితంలో నిరంతరంగా పేదల పక్షాన నిలిచినటువంటి ప్రజాస్వామ్యవాది చంద్రశేఖర్‌గారు. పాత తరం నాయకులు కొంతమంది. ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నపుడు, కొంతమంది ఒక సిండికేట్‌గా ఏర్పడి ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా పని చేసినపుడు ఇందిరాగాంధీ పక్షాన సిద్ధాంత, సైద్ధాంతిక ప్రాతిపదికను అందించినటువంటి చంద్రశేఖర్‌గారు – ఆనాడు ఇందిరాగాంధీ పక్షాన వుంటూ బ్యాంకుల జాతీయత, పేద ప్రజానీకానికి భూముల పంపిణీ, బ్యాంకుల ద్వారా అనేక ఆర్థిక ప్రగతిని సాధించడానికి ఆరోజు నిజంగా వ్యూహ రచన చేసిన మహానేత చంద్రశేఖర్‌గారు.

కాంగ్రెస్‌పార్టీలో కొనసాగుతూ, ప్రజలకు అనుకూల విధానాలను అందించినటువంటి వ్యక్తి, ఆనాడు ఎమర్జన్సీ సందర్భంగా ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా పోరాడినటువంటి చంద్రశేఖర్‌ను కూడా ఎమర్జన్సీలో దాదాపు 18 నెలలు జైలులో పెట్టడం జరిగింది. ఆ సందర్భంగా జనతా పార్టీ ఏర్పాటుకు నిరంతరంగా కృషి చేసి, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రముఖ పాత్ర వహించినటువంటి మాజీ ప్రధాని చంద్రశేఖర్‌గారు – ఈనాడు అనేక రాజకీయపార్టీలకు సుపరిచితులు, భవిష్యత్తులో బాగా గుర్తించుకోదగిన వ్యక్తి . ప్రజాస్వామ్యంలో ప్రజలను నమ్ముకుంటే తిరుగు ఉండదని నమ్మిన మహానేత ఆయన . ఏనాడు కూడా ఓటమి పాలుగాకుండా నిరంతరంగా తొమ్మిదిమార్లు ఆయన లోక్‌సభకు ఎన్నికై ప్రజల గుండెల్లో తనకున్నటువంటి స్థానాన్ని పదిలపరుచుకుని, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ఆదర్శవాదిగా నిలిచినటువంటి మాజీ ప్రధాని చంద్రశేఖర్ – ఈనాడు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యవాదులెవ్వరూ మరచిపోలేని వ్యక్తి. వారు 1983 లో గ్రామీణ భారతాన్ని తన పాదయాత్ర ద్వారా స్పృ శించారు, 1983 కు ముందుగాని, తర్వాత గాని ఏ రాజకీయ నాయకుడు కూడా ఆవిధంగా చేయడానికి సాహసించలేదు. కన్యాకుమారి నుంచి ఢిల్లీ వరకు ఆరు నెలలు నిరంతరంగా పాదయాత్ర చేసి గ్రామీణ భారత వ్యవస్థలో ఉన్న అనేక ప్రజాసమస్యలను నిజంగా, ప్రత్యక్షంగా చూసి, సేకరించి, పార్లమెంటులో సదరు సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పని చేసినటువంటి మహనీయుడు ఈదేశాన్ని వదలి స్వర్గస్తులు కావడం నిజంగా మనందరికీ తీరని లోటు . ఈ సందర్భంగా వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రికల్): అధ్యక్షా, జన్మించిన ప్రతి వ్యక్తికీ మరణం అనివార్యమైనా, చంద్రశేఖర్‌గారు ఒక యువ నేతగా పార్లమెంటులో ప్రవేశించిన తర్వాత ప్రజల పక్షాన, రాజ్యాంగ ఫలాలు నిరాకరించబడుతున్న వర్గాల కోసం కావలసినటువంటి అనేక అంశాలకు సంబంధించి పరిశీలన చేసి వాటి కోసం పని చేసిన వ్యక్తి. అదేగాకుండా తన సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో అనేకసార్లు ఆటుపోట్లు వచ్చినప్పటికీ కూడా, కొద్దోగొప్పో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ ఒక మంచి రాజకీయవేత్తగా ఆయన ముందుకు సాగారు.

ఉ.10.20

తాను ఉన్న పార్టీలో ఎవరైనా చెప్పిన విషయాలను వెంటనే బలపరచకుండా అవి ఏ రకమైన ప్రభావం చూపిస్తాయోనని తనదైన శైలిలో ఆలోచన చేసి పరిపాలన చేసిన వ్యక్తి. మన ముందున్న చరిత్ర దానికి నిదర్శనము. రాజ్యాంగ ఫలాలు నిరాకరించబడ్డ వాళ్లు , రాజ్యాంగ హక్కులు నిరాకరించబడ్డ వాళ్ల కోసం, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ , భూ సంస్కరణలు అమలు చేసే విషయంలో ముందున్న వ్యక్తి.

మన చట్టం అనేక రకాలుగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, చట్ట ఫలాలు ప్రజలకు చేరాలని ఆలోచన చేశాడు. అధికారంలో ఉన్నప్పటికీ వారికి సంబంధించి ఫలాలు ప్రజలకు చెందాలని ముందుకు సాగిన వ్యక్తి. చంద్రశేఖర్‌గారు అనేకసార్లు పార్లమెంటుకు ఎన్నుకోబడ్డప్పటికీ నిగర్వీగా ప్రజల ముందుకు వెళ్లి సామాన్య ప్రజలకు అనేక రకాలుగా తనదైన శైలిలో మేలు చేసి ప్రజల హృదయాలలో స్థానం పదిలపరచుకోగలిగారు. ఇనప్పుడున్న పరిస్థితులలో అనేక అవకాశవాద రాజకీయాలు కాకుండా స్వచ్ఛమైన సూటైన రాజకీయ ప్రతిపాదనతో ముందుకు సాగిన వ్యక్తి. అటువంటి సమయంలో భారత రాజకీయాల నుండి నిష్క్రమించడం, మరణించడం అనేక రకాలుగా బాధాకరము, విచారకరము. మా సిపిఐ (ఎమ్) శాసనసభాపక్షం పార్టీ తరపున వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తున్నాము. ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, భారత మాజీ ప్రధాని చంద్రశేఖర్‌గారి మృతి మన దేశానికి తీరని లోటు. ప్రధానంగా వారు జీవించిన కాలంలో వారి జీవితం మన దేశానికి ఆదర్శప్రాయంగా ఉన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే నా కంటే ముందు మాట్లాడిన ప్రజా నాయకులు అందరూ వివరించినట్లుగా వారు ఉత్తరప్రదేశ్‌లో జన్మించి మెట్రిక్యులేషన్ వరకు చదివి క్లర్క్ ఉద్యోగం కోసం ప్రయత్నించి ఉద్యోగం దొరకక పి.జి. వరకు చదువు కొనసాగించిన తరువాత ప్రజా సేవలో నిమగ్నం కావాలని , ప్రజా సోషలిస్టు పార్టీలో చేరి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పనిచేశారు. ఆ విధంగా వారు ఆత్మస్థైర్యంతో సాహసోపేతమైన కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించుకున్నారు. తరువాత వారి సహచరుల సూచనల మేరకు కాంగ్రెసు పార్టీలో అడుగుపెట్టారు. కాంగ్రెసులో ఉంటూ ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ పార్టీలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక తరహాలో వ్యవహరించారు. ఆయన యంగ్‌టర్క్‌గా ప్రసిద్ధికెక్కారు. ఈ రోజు యువకులకు ఆదర్శంగా నిలుస్తున్న విషయం నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఆయన ముక్కుసూటిగా వ్యవహరించి ప్రత్యేకమైన పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారని నేను ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను. అలాగే ఆయన కాంగ్రెసు పార్టీ నుండి బయటకు వచ్చిన తరువాత జనతాపార్టీ ఏర్పాటు చేసి, 1977లో జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జనతాపార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. జనతాపార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు కాంగ్రెసు పార్టీ బయట నుండి మద్దతు ఇస్తున్న తరుణంలో ఈ దేశంలో అనేక రకాల మార్పులు తీసుకురావడానికి ప్రధానంగా పనికి ఆహార పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు పని కల్పించే ప్రయత్నం చేశారు. కంట్రోల్ , వస్తువులను విక్రయిస్తున్న దానిని ఎత్తివేసి వాటిని ఓపెన్ మార్కెట్ చేసి, అందరికీ సరసమైన ధరలకు అందించారు. ఆ విధంగా అనేక రకాల ప్రయత్నాలు చేశారు. ఆ విధానలను మనం ఈ రోజు నెమరువేసుకోవాలి. వారు ఎలాంటి మంత్రి పదవి చేపట్టకుండా ప్రధానమంత్రి పదవిలో ఏడు మాసాలు ఉన్నప్పటికీ అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఆర్థిక స్థితిగతులు గురించి చెప్పవలసిన అవసరం లేదు. అలాగే ఈ భూసంస్కరణ చట్టాన్ని అమలు చేయడానికి దైనందిన పరిష్కారాల విషయంలో ఆయన ఒక ప్రత్యేకమైన బ్యాంకుల జాతీయకరణ విషయంలో కాని డౌన్ ట్రాడెన్ సెక్షన్‌కు సంబంధించి అనేక అంశాల మీద ప్రత్యేకంగా కృషి చేశారు. ఆయన మరణం దేశానికి పెద్ద లోటు అని అభిప్రాయపడుతున్నాను. సిపిఐ శాసనసభా పక్షం తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(MINOR DISTURBANCES)

MR.SPEAKER: As we are discussing on the Condolence Motion, I appreciate your silence.

جناب سید احمد پاشاہ قادری۔ جناب اسپیکر صاحب سابق وزیر اعظم چندر شیکھر صاحب کی موت سے ہندوستان ایک قدیم سیاستدان سے محروم ہوگیا۔ چندر شیکھر صاحب غریب اور کمزور طبقات کے ایک نمائندہ تھے اور سب کے لئے آواز اُٹھاتے تھے۔ جب وہ وزیر اعظم تھے اُس دوران' اُن کی ہوئی ہوئی ایک تقریر مجھے یاد آتی ہے کہ انہوں نے کہا تھا کہ میں کالج کو جب جاتا تھا تو گھر سے تین کلومیٹر کے فاصلہ پر کالج تھا اور میری غربت کا یہ حال تھا کہ میں کالج کو پیدل جاتا تھا۔ میرے پاس کوئی سواری نہیں تھی۔ بہر حال وہ بہت ہی کمزور طبقات کی آواز کو بھی اُٹھاتے تھے اور خود بھی غربت سے اوپر آئے اور اتنی ترقی کئے کہ ہندوستان کے وزیر اعظم بنے۔ وہ سیاست میں اپنا ایک منفرد مقام رکھتے تھے۔ ان کی شرافت اور انکی سیاست میں مدبرانہ حیثیت تھی۔ ان کی اپنی ایک انفرادی پہچان تھی۔ وہ ہر ایک کے لئے یکساں طور پر آواز اُٹھاتے تھے۔ وہ کبھی بھی اپنے اصولوں کے خلاف کوئی معاہدہ نہیں کئے اور نہ کسی طاقت سے گھبرائے' ہمیشہ سب کے ساتھ انصاف کرنے کا جذبہ رکھتے تھے۔ عوامی زندگی میں اخلاقی کردار کا ایک نمونہ تھے۔

بہر حال مجلس اتحادالمسلمین کی طرف سے چندر شیکھر صاحب کی موت پر ہم تعزیت کرتے ہیں۔ انکے افرادِ خاندان سے ہمدردی کا اظہار کرتے ہیں کیونکہ یہ ایک قدرتی موت تھی' وہ بیمار ہوئے اور اسکے بعد انکا انتقال ہوا' لیکن ہونا تو یہ چاہیئے تھا کہ آندھرا پردیش کا صدر مقام حیدرآباد جسکی تاریخی مسجد میں بم بلاسٹ اور پولیس فائرنگ سے لوگ شہید ہوئے' پہلے اُن شہیدوں کے لئے دو منٹ کی خاموشی مناتے تو بہتر تھا کیونکہ ہم اس قرارداد کے مخالف نہیں' قرارداد کی ہم تائید کرتے ہیں اور اس دہشت گردی کے خلاف مجلس اتحادالمسلمین کا مطالبہ تھا کہ پہلے ان دہشت گردی کے نشانہ بننے والے شہداء کیلئے دو منٹ کی خاموشی مناتے اور اسکے بعد یہ سابق وزیر اعظم کی تعزیت پیش کرتے تو بہتر تھا' لیکن افسوس کی بات ہے کہ ایسا نہیں ہوا۔ آج بھی اسپیکر صاحب سے میری درخواست ہے کہ اس قرارداد پر جہاں ہم چندر شیکھر صاحب کی موت پر افسوس کا اظہار کرتے ہوئے انکے افرادِ خاندان کے ساتھ تعزیت کرتے ہیں وہیں پر ہم حیدرآباد میں بم بلاسٹ میں مرنے والے اور پولیس فائرنگ میں مرنے والے شہداء کے لئے بھی تعزیت کرتے ہیں اور انکے افرادِ خاندان کے ساتھ ہم اظہارِ ہمدردی کرتے ہیں۔

میں ان چند خیالات کے ساتھ امید کرتا ہوں کہ اسپیکر صاحب مزید بم بلاسٹ کے شہداء کی قرارداد کے لئے بھی ٹائم دیں گے۔

ఉ.10.30

MR. SPEAKER : That has already been accepted and the same will be taken-up tomorrow.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)‌: అధ్యక్షా, మాజీ ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్ గారి సంతాప తీర్మానం జరుగుతుంది. వారు అధ్యక్షులుగా ప్రారంభించినటువంటి జనతా పార్టీలో నేను విద్యార్థి నాయకుడిగా ఆ రోజు జనతా పార్టీలో చేరాను. ఎన్ని ఆటంకాలు ఎదురైనప్పటికీ తాను ఎంచుకున్న మార్గం నుంచి ఒక్క అంగుళం కూడా పక్కకు జరుగకుండా ధైర్యముతో ముందుకు వెళ్లిన వ్యక్తి శ్రీ చంద్రశేఖర్ గారు. ఆయన ప్రధానంగా రాజకీయాలలో వ్యక్తి ఆరాధనను వ్యతిరేకించినటువంటి గొప్ప సుగుణం వున్న వ్యక్తి. ఎనిమిది సార్లు లోక్‌సభకు గెలిచారు. ఒకే ఒక్కసారి 1984లో శ్రీమతి ఇందిరా గాంధీ గారి హత్యానంతరం జరిగిన ఎన్నికలలో తప్ప అన్ని ఎలక్షన్స్‌లో ఒకటే నియోజకవర్గం నుంచి వరుసగా గెలిచినటువంటి వ్యక్తి. కాంగ్రెస్‌లో వున్నప్పుడు సోషలిస్ట్ భావాలతో వున్నటువంటి వ్యక్తులందరినీ కూడగట్టి ఒక యంగ్‌టర్క్‌గా పేరు తెచ్చుకొని, మన రాష్ట్రానికి గవర్నరుగా వున్న కృష్ణకాంత్ గారు గాని, మోహన్‌ధారియా గారు గాని, రాంనాథ్ గారు గాని వీళ్లందరితో కలిసి కాంగ్రెస్‌లో ఒక ప్రెషర్ గ్రూపుగా ఆ రోజు దేశానికి సంబంధించి అనేక సంస్కరణలు రావడంలో గాని, పేద ప్రజల యొక్క సముద్ధరణ కోసం కాంగ్రెస్ పార్టీలో వుంటూ, కాంగ్రెస్ పార్టీ యొక్క అధిష్టానంపై వత్తిడి

తీసుకురావడం కోసం ఒక యంగ్ టర్క్ గ్రూపుగా చంద్రశేఖర్ గారు ఆ రోజు చేసినటువంటి ప్రయత్నం ఏదైతే వుందో, మరి ఆ రోజు కాంగ్రెస్ నాయకులందరూ కూడా చంద్రశేఖర్ గారి గ్రూపు అంటే సానుకూలంగా స్పందించి ఒక మంచి అభిప్రాయాన్ని వ్యక్తం చేసినటువంటి వ్యక్తిగా ఆ రోజు పేరు తెచ్చుకున్న వ్యక్తి. 1983లో, ఈ రోజు రాజకీయాలలో కష్టపడి పనిచేయాలనే మనస్తత్వం రాజకీయ నాయకులకు రావాలో అది చంద్రశేఖర్ గారు స్వయంగా పాదయాత్ర చేసి చూపించారని చెప్పి మనవి చేస్తున్నాను. ఈ రోజున అనేక మంది రాజకీయ నాయకులు గ్రూపుల ద్వారానో, ఇతరత్రా ద్వారానో పైకి వస్తున్నటువంటి రాజకీయ నాయకులకు ఆనాటి నుండి వాళ్లు పాదయాత్రల ద్వారా ప్రజల మధ్యకు వెళ్లి, ప్రజల యొక్క కష్టసుఖాలు తెలుసుకోవాలని నేటి యువతరం రాజకీయ నాయకులకు చాటి చెప్పినటువంటి మహోన్నతమైన వ్యక్తి, సుమారు ఆరు సంవత్సరముల పాటు ఐదువేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినటువంటి వ్యక్తి చంద్రశేఖర్ గారు. ఆ రకమైన మంచి భావాలు వున్నటువంటి వ్యక్తి ఈ తరం రాజకీయ నాయకులకు ప్రజల మధ్యకు వెళ్లి ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవలసిన అవసరం పైన ఒక ఆదర్శం వున్నటువంటి వ్యక్తి చంద్రశేఖర్ గారు. అదే విధంగా బ్యాంకుల జాతీయకరణ విషయంలో గాని, రాజభరణాల రద్దు విషయంలో గాని అప్పుడు వున్న ప్రభుత్వానికి ముందు వుండడమే కాదు, పూర్తిగా శ్రీమతి ఇందిరా గాంధీ గారికి సహకరించి, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీలో మద్దతు కూడగట్టడంలో యంగ్‌టర్క్ గ్రూపులో చంద్రశేఖర్ గారు ప్రముఖ పాత్ర పోషించారు. బ్యాంకుల జాతీయకరణ విషయంలో చంద్రశేఖర్ గారు ముందు వున్న విషయాన్ని మీద్వారా మనవిచేస్తున్నాను. అదే విధంగా వారి జీవితంలో ప్రధానమైన ఘట్టం 1985లో ఎమర్జెన్సీ. ఎమర్జెన్సీ విధించినప్పుడు శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రజాస్వామ్యాన్ని పాతర వేసినప్పుడు చంద్రశేఖర్ గారు సొంత పార్టీలో వుండి శ్రీమతి ఇందిరా గాంధీ గారికి వ్యతిరేకంగా గళం విప్పినటువంటి వ్యక్తి, ప్రజాస్వామ్య భావాలు కలిగిన వ్యక్తి చంద్రశేఖర్ గారు. ఆ విషయాన్ని, వారి ఆలోచనా విధానాన్ని మనమందరమూ కూడా అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఆ రోజు జైలు జీవితాన్ని " మీసా " కింద గడిపారు. అదే విధంగా జయప్రకాష్ నారాయణ గారి సంపూర్ణ విప్లవంలో ప్రముఖ పాత్ర పోషించారు. జనతా పార్టీలోనే సోషలిస్టులు, పాత కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనసంఘ్ ఈ మూడు పార్టీలు కలసి ఆరోజు జనతా పార్టీ ఏర్పాటుతో 1977 నుండి సుమారు 11 సంవత్సరముల పాటు జనతా పార్టీకి అధ్యక్షులుగా వున్నారు. వారి నాయకత్వంలో మొట్టమొదటిసారిగా కాంగ్రెసేతర ప్రభుత్వంలో వారు అధ్యక్షులుగా వున్న జనతా పార్టీకి మొరార్జీ దేశాయ్ గారితో ప్రభుత్వాన్ని తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి చంద్రశేఖర్ గారు. జయప్రకాష్ నారాయణ గారి సలహాతో అనేక రకాల సోషలిస్ట్ ఉద్యమాలు కాంగ్రెస్ పార్టీలో వున్నప్పుడు కూడా వారిని గురువుగా భావించిన వ్యక్తి చంద్రశేఖర్ గారు. ఆ రకంగా జయప్రకాష్ నారాయణ గారి భావాలు గాని, సోషలిస్టుల భావాలు గాని, అభ్యుదయ భావాలు గాని, అభివృద్ధి విషయంలో గాని, పేద ప్రజల విషయాలలో గాని ఎప్పుడూ, ఎక్కడా కూడా ఆయన చనిపోయేవరకూ కూడా ఎవరితోటి కాంప్రమైజ్ కాకుండా వున్నటువంటి వ్యక్తి. పార్లమెంట్‌లో వారు లేచారంటే ప్రధానమంత్రి గాని, కాంగ్రెస్ పార్టీలో గాని, మాజీ ప్రధాని గాని లేకపోతే అన్ని పార్టీల వారు కూడా వారి ఉపన్యాసం వినాలని లేచినిలబడ్డారంటే వారు ముక్కుసూటిగా చెప్పేటటువంటి మాటలు, అందులో వున్న స్ఫూర్తిని పొందాలని అన్ని రాజకీయ పార్టీలు వారిని స్ఫూర్తిగా తీసుకుంటారు. ఆ రకమైన వ్యక్తి నిజంగా చంద్రశేఖర్ గారి మృతి పట్ల నేను తీవ్రమైన సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నానని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు భారతీయ జనతా పార్టీ తరపున నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను.

SRI K. RAMULU (Metpalli): Mr. Speaker, Sir, I express my heart-felt sorrow on the demise of late Sri Chandrasekhar, former Prime Minister of India. I also take this opportunity to express my deep sympathy to his family members. Mr. Chandrasekhar

was an instrumental in brining about several measures viz. land ceiling, nationalisation of banks etc. when he was in the seat of power i.e. the Prime Minister of India. During the course of the political turmoil when emergency was imposed, Mr. Chandrasekhar had strongly opposed late Smt. Indira Gandhi. Stalwarts like Sri Krishna Kanth, Sri Mohandaria, Ramdar and Smt. Lakshmikanthamma were the strong followers of Mr. Chandrasekhara. All these great personalities had inspired Smt. Indira Gandhi. They used to give excellent advises and suggestions to Smt. Indira Gandhi for up-lift of the poor people who are living below the poverty line. Both inside and outside the Parliament, Mr. Chandrasekhar used to inspire the entire nation by virtue of rendering outstanding services to the poor people for several decades. Such a great personality is no more with us. I strongly condole his death.

As I have been elected as the first time Public Representative and came here, I have been hearing that there are people who are possessing 10000 acres, 2000 acres, 1700 acres and 1500 acres of land. Earlier I had never heard of such news because of naxal menace. Late Smt. Indira Gandhi when she was in the seat of power, she had very bravely brought forward the legislation for imposing ceiling on lands. Somewhere some check is needed to be put in over the land ceiling, otherwise, the number of land less poor people in the country would go on increasing, which again would lead to social disturbances. When we have nationalised the banks in our country, it cannot be impossible to regulate the possession of a large chunk of land in the hands of only a few people in the society. In the recent past, so many private banks / international banks have been coming-up. Recently we have seen as to what has happened. Just for a loan amount of Rs. 10,000/-, a person was killed which incident has to be condemned by one and all. My best friend Mr. T. Devender Goud is here. If this is the situation, where are we going? I am unable to understand as to what is happening to the nation. As it is high time, let us all rise above politics and commit and dedicate ourselves for the up-lift of the poor people living below the poverty line in our country. Just because Sri Chandrasekhar was the Prime Minister of India or he became the President of the National Party, I am not appealing, but by virtue of his spirit and sacrificed services we all have to get inspired. During the course of our college days, we used to get inspiration by the invaluable speeches and the services of Sri Chandrasekhar. The entire youth was behind him in those days. Now the entire political scenario has been changed in a very drastic manner.

Therefore, on account of the sad demise of Sri Chandrasekhar, former Prime Minister of India and as a mark of respect to him, I earnestly appeal to the Hon'ble Speaker to kindly take necessary initiative to install his portrait somewhere in the premises of the Assembly.

I once again condole his death. I Thank the Hon'ble Speaker for having given me an opportunity to say a few words over the Condolence Motion moved by the Government.

డా.జి. కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, చంద్రశేఖర్ గారి మరణం పట్ల ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ ఒక రెండు విషయాలు స్పందించి నేను మాట్లాడుతున్నాను. పెద్దల జీవితాల నుంచి పిన్నలుగా వున్నవాళ్లు గాని, సీనియర్స్ నుంచి జూనియర్స్ నేర్చుకోవలసిన విషయాలు, స్ఫూర్తితో తీసుకోవలసిన విషయాలు, ఇప్పుడు మాట్లాడిన సభ్యుల దగ్గర నుంచి తెలుసుకొన్న విషయాలు రెండు చెప్పి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ముగిస్తాను.

ఉ. 10.40

ఇక్కడ రెండు విషయాలు నేను చెప్పదలచుకున్నాను. ఒకటి, ప్రజా సమస్యలను తెలుసుకోవాలంటే పాద యాత్రలు ఎంతైనా ఉపయోగపడగలవని చెప్పిన పెద్దలు వారు. రెండు, తొమ్మిది సార్లు లోక్‌సభకు పార్లమెంట్ సభ్యులుగా ఎలక్ట్ అయినా, ఒకసారి కూడా మంత్రి కాకుండానే దేశ ప్రధానిగా పదవిని పొందిన మహనీయుడు ఆయన. అది నాకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చింది. ఆ రెండు విషయాలపై స్పందించి ఈ రోజు మీ దగ్గర పర్మిషన్ తీసుకొని మాట్లాడుతున్నాను. ఏది ఏమైనా వారి లేని లోటు దేశానికి తీరని లోటు. వారి కుటుంబసభ్యులకు ఊరట కలగాలని, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి(ఖైరతాబాద్): అధ్యక్షా, చంద్రశేఖర్ గారు మాజీ ప్రధాని. ఆయన మరణించిన సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి మద్దతునిస్తున్నాను. వారు దేశానికి ఏడు మాసాలు ప్రధానమంత్రిగా ఉన్నారు. మొన్న 8వ తేదీనాడు అంటే జూలై,8, 2007 నాడు అపోలో హాస్పిటల్‌లో, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించడం జరిగింది.

ఆయన జూలై,1, 1927లో ఉత్తర్‌ప్రదేశ్‌లో జన్మించడం జరిగింది. మెట్రిక్యులేషన్ పాస్ అయిన తరువాత వారు క్లరికల్ ఉద్యోగం గురించి అప్లై చేసినప్పుడు, మీది చాలా చిన్న వయస్సు, ఉద్యోగం ఇవ్వడం కుదరదని అన్నారు. ఆయనకు ఉద్యోగం రావకపోవడం మంచిదయ్యింది. వారు ప్రధానమంత్రి కాగలిగారు. ఆయన తరువాత అల్హాబాద్‌లో పి.జి విద్యను పూర్తి చేసారు. వారు మొట్టమొదట ప్రజా సోషలిస్ట్ పార్టీలో చేరారు. 1964 లో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అతను ఒక ప్రెజర్ గ్రూప్ అని ఇప్పుడే కొంతమంది శాసనసభ్యులు చెప్పారు. వారి కాని కృష్ణ కాంత్ గారు గాని వీళ్లంతా ప్రెజర్ గ్రూప్‌గా ఏర్పాటయ్యారు. మొరార్జీ దేశాయ్, నిజలింగప్ప, ఎస్.కె. పాటిల్ వంటి వ్యక్తులు గ్రూప్‌గా తయారయ్యారు. పద్నాలుగు బ్యాంకులను నేషనలైజ్డ్ బ్యాంకులుగా చెయ్యాలని, రాజభరణాలు రద్దు చెయ్యాలని ఇందిరా గాంధి గారు నిర్ణయాలు తీసుకున్నారు. ఇందిరా గాంధి గారికి మద్దతు తెలియజెయ్యాలనే ఉద్దేశ్యంతో వారు ఒక యంగ్ ప్రెషర్ గ్రూప్‌గా ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఆరోజు ఇందిరా గాంధి గారు బ్యాంకులను నేషనలైజ్డ్ బ్యాంకులుగా చెయ్యడం వల్ల, రాజభరణాలు రద్దు చెయ్యడం వంటి కార్యక్రమాలు చేసారు. పేద ప్రజానీకానికి, అట్టడుగు వర్గాల వారి అభివృద్ధికి సాయపడాలనే ఉద్దేశ్యంతో వారు ఇందిరా గాంధి గారికి సపోర్ట్ చెయ్యడం జరిగిందని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. 1990లో ప్రధాన మంత్రి అయిన వి.పి. సింగ్ నుండి విడిపోయి జనతా సమాజ్ వాది పార్టీ ఏర్పాటు చేసారు. వారు ప్రధాన మంత్రిగా ఏడు మాసాలున్నా చక్కగా పరిపాలించారన్న సంగతిని మనం మరచిపోకూడదు. 1983లో కన్యాకుమారి నుండి ఢిల్లీ వరకూ పాదయాత్ర చేసిన సంగతి మనం మరచిపోరాదని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. కావున, అటువంటి మహానాయకుడు ఈరోజు మనలో లేనందుకు ఎంతో బాధ కలుగుతుంది. అతని మృత్యువు దేశానికి తీరని లోటు. కాబట్టి వారి కుటుంబానికి, వారి ఇద్దరి కుమారులకు సానుభూతి తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ యం. సత్యనారాయణరావు(కరీంనగర్) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. ఈ సందర్భంగా చంద్రశేఖర్ గారి విషయం నేను చెప్పాలి. నాకు దాదాపు ఇరవై సంవత్సరాలు వారితో దగ్గర సంబంధం ఉంది. ఉభయులము కూడా పార్లమెంట్ సభ్యులుగా పనిచేసాము. తెలంగాణా ఇష్యూ 1971లో పార్లమెంట్‌లో వచ్చింది. అప్పుడు కొంచెం ఉడుకు నెత్తురు ఉండేది, బాగా మాట్లాడేవాడిని. దాదాపు రెండుమూడు సార్లైనా మాట్లాడేవాడిని. అప్పుడప్పుడూ స్పీకర్ గారు

ఏమిటి, ఎప్పుడూ నువ్వే లేచి మాట్లాడతావా అనంటే చంద్రశేఖర్ గారు, వాజ్‌పాయ్ గారు ఇద్దరూ లేచి, ఆయన ఏమి మాట్లాడుతున్నాడో వినండి, ఒక ఇష్యూ గురించి ఫైట్ చేస్తున్న వ్యక్తి అని అనేవారు. ఆ విధంగా మాట్లాడుతుంటే మీరు అడ్డుకోవడం భావ్యం కాదని మందలించిన సందర్భాలున్నాయి. అందువల్లే వారికి, నాకు దగ్గర సంబంధాలు ఏర్పడ్డాయి.

అధ్యక్షా, 5 సంవత్సరాలు నేను ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా ఇందిరా గాంధి గారి దగ్గర ఉన్నప్పుడు నా బంగ్లా, ఆయన బంగ్లా పక్కపక్కనే ఉండేవి. నాది రెండవ బంగ్లా, ఆయనది మూడవ బంగ్లా. దాదాపు ప్రతి వారం మేము ఉభయులం కలిసేవాళ్లం. నా ఇంటికి ఆయనను భోజనానికి పిలిచేవాడిని, ఆయన ఇంటికి నేను భోజనానికి వెళ్లేవాడిని. మేము ఎన్నో మాట్లాడుకునేవాళ్లము. ఏ.ఐ.సి.సి మీటింగ్స్‌లో ఆయన నిర్భయంగా, ఉన్నది ఉన్నట్లు మాట్లాడేవారు. దాని వల్ల కొన్ని ఇబ్బందులు కూడా పడ్డాడు. మొత్తం మీద అతననుకున్న విషయం చెప్పేవాడు. ప్రతి ఏ.ఐ.సి.సి మీటింగ్‌లో ఆయన, కృష్ణకాంత్ గారు, పంజాబ్ నుండి ఒక వ్యక్తి ఉండేవాడు, ఆయన, ఇలా అయిదు మంది ఉండేవారు. పంచ పాండవులు అనే వాళ్లు. వీళ్లంతా యంగ్ గ్రూప్‌గా ఏర్పడ్డారు. ఎవరైతే సోషలిస్ట్ భావాలకు వ్యతిరేకంగా, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు, బీద వాళ్లకు వ్యతిరేకంగా మాట్లాడేవారో దానిని నిర్భయంగా ఆయన వ్యతిరేకించేవారు. ఇందిరా గాంధి గారు ఏవైతే నిర్ణయాలు తీసుకున్నారో దానికి వీళ్ల గ్రూపే కారణం. దాని వెనక వీళ్ల ఒత్తిడి ఉంది.

నేను మూడు సార్లు పార్లమెంటేరియన్ గా ఉన్నప్పుడు, నేను చూసిన బెస్ట్ పార్లమెంటేరియన్ ఒకాయన చంద్రశేఖర్ మరొకాయన వాజ్‌పాయ్. వాజ్‌పాయ్ గారు ఏ పార్టీ అయినా కావొచ్చు. వాజ్‌పాయ్ గారు, చంద్రశేఖర్ గారు హౌస్‌లో మాట్లాడుతుంటే మేము పరిగెత్తుకుంటూ వచ్చి వినేవాళ్లము. అంతేకాకుండా అప్పుడప్పుడు నేను గ్యాలరీలో కూర్చొని చూసేవాడిని. స్పీకర్ ఎప్పుడైనా ఇబ్బంది పడుతుంటే, ఆయన కంట్రోల్ చేయలేని పరిస్థితి ఉన్నప్పుడు, అక్కడ ఎంత పెద్ద వ్యక్తి ఉన్నా చంద్రశేఖర్ గారు మందలించేవారు. నువ్వు మాట్లాడేది తప్పు, ప్రజాస్వామ్య పద్ధతులను పాటించాలి, అల్లరి చెయ్యకూడదు, పోడియం వద్దకు వెళ్లకూడదని ఎన్నో చెప్పేవారు. అటువంటి వ్యక్తి లేని లోటు, తీరని లోటని మనవి చేస్తున్నాను. నేను ఎక్కువ సమయం తీసుకోను. చాలా మంది వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేసారు. చంద్రశేఖర్ గారు ఆయన చెప్పదలచుకున్న విషయం నిర్మొహమాటంగా చెప్పేవారు. అతను భావాలను వ్యక్తపరిచేటప్పుడు వెనుకాముందాడేవారు కారు. అటువంటి వ్యక్తిని కోల్పోవడం మన దురదృష్టకరం. అటువంటి వ్యక్తిని కోల్పోవడం వల్ల మన ప్రజాస్వామ్యానికి, దేశానికి చాలా నష్టం కలుగుతుంది. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుకుంటూ, వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.10-50

శ్రీ నాయని నర్సింహారెడ్డి(ముషీరాబాద్)ః అధ్యక్షా, మాజీ భారత ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌గారు జూలై 8వ తేదీనాడు పరమపదించారు. వారు సోషలిస్టు నాయకునిగా దేశంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకొన్న నాయకుడు. ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో యంగ్ టర్క్స్ గ్రూప్‌ను ఏర్పరచి పేదలకు, బడుగు, బలహీనవర్గాలకు లాభం జరిగేట్లు బ్యాంకుల జాతీయకరణ విషయంలో వారు ప్రెజర్ గ్రూప్‌గా పనిచేసి ప్రజలకు లాభం చేసిన వ్యక్తి. అదే విధంగా ఆచార్య నరేంద్ర దేవ్‌గారి సోషలిస్టు భావాలకు ప్రభావితమై ప్రజా సోషలిస్టు పార్టీలో చేరి వారు ఆ పార్టీ అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నిక కావడం జరిగింది. ఆ తరువాత వారు ఎనిమిదిసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారు కాంగ్రెస్ పార్టీలో సభ్యునిగా ఉండి అప్పటి భారత ప్రధాని

శ్రీమతి ఇందిరా గాంధీ1975లో విధించిన ఎమర్జెన్సీని వ్యతిరేకించి జైలుపాలయ్యారు. వారు అప్పుడు 18 మాసాలు జైలులో గడిపారు. తరువాత జానతా పార్టీ ఆవిర్భవించినపుడు ఆ పార్టీకి జాతీయ అధ్యక్షులుగా కూడా వారున్నారు. వారి నాయకత్వంకింద పనిచేసే అదృష్టం మాకు కలిగింది. 1978లో నేను జనతా పార్టీ అభ్యర్థిగా నేను శాసనసభకు ఎన్నికయ్యాను. వారు భారత యాత్ర పేరుతో కన్యాకుమారి నుంచి ఢిల్లీవరకు పాదయాత్ర చేశారు. వారు చాలా గొప్ప వ్యక్తి. నిర్మొహమాటంగా ఆయన తాను అనుకున్న దానిని చెప్పే శక్తిగలవారు. వారు భారత మాజీ ప్రధాన మంత్రిగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు కూడా శ్రీమతి సోనియా గాంధీగారికి, ప్రధానమంత్రిగారికి లేఖలు రాశారు. అదే విధంగా వారు చాలావరకు పేదలకు, ప్రజాస్వామ్యానికి అనుసకూలంగా పార్లమెంట్‌లో, పార్లమెంటుకు వెలుపల ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రజలకు ఎనలేని సేవలు చేసిన గొప్ప వ్యక్తి. వారు మన మధ్య లేకపోవడం మన దేశానికి చాలా తీరని నష్టం. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ వై.కిష్టారెడ్డి(కల్వకుర్తి): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. సోషలిస్టు యోధునిగా, ప్రజాస్వామ్యవాదిగా, లౌకికవాదిగా, మానవతావాదిగా, మంచి పార్లమెంటేరియన్‌గా అందరిచేత గుర్తించబడిన మహానాయకుడు శ్రీ చంద్రశేఖర్‌గారు. ఎనభై సంవత్సరాల వయసులో బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ మూడు నెలలుగా వారు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఈ నెల 8వ తేదీన స్వర్గస్తులైనారు. నేను కూడా వారి నాయకత్వంలో పనిచేసే అవకాశం, ఎమర్జెన్సీ కాలంలో ఒక సంవత్సరం వారితో జైలులో ఉండే అవకాశం నాకు కలిగింది. త్యాగధనుల యొక్క, స్వాతంత్ర్య సమరయోధుల యొక్క ప్రభావం ఉన్న ఆ రోజుల్లో 1927వ సంవత్సరంలో జన్మించిన శ్రీ చంద్రశేఖర్‌గారు 1962వ సంవత్సరంలో ప్రజా సోషలిస్టు పార్టీ ద్వారా రాజ్యసభకు ఎన్నికయ్యారంటే వారి గొప్పదనం, వారి నాయకత్వ లక్షణాలను మనం గుర్తించాలి.

విద్యార్థి దశనుంచి వారు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. వారు అలహాబాద్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించారు. వారి విద్యాభ్యాసం పూర్తయిన తరువాత సోషలిస్టు పితామహులైన ఆచార్య నరేంద్రదేవ్ గారి పిలుపుమేరకు 1950వ సంవత్సరంలో ప్రజా సోషలిస్టు పార్టీలో వారు చేరి పేదలకోసం, బడుగు, బలహీనవర్గాలకోసం నిజమైన సోషలిస్టుగా అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిన వ్యక్తి శ్రీ చంద్రశేఖర్‌గారని మనవిచేస్తున్నాను. 1965లో నెహ్రూగారి విధానాలకు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరారు. చంద్రశేఖర్‌గారు కాంగ్రెస్ పార్టీలో ఉండి, పార్టీలోని అభ్యుదయవాదులైన యువకులను సమీకరించి యంగ్ టర్క్స్‌గా శ్రీ కిషన్‌కాంత్, శ్రీ మోహన్‌తాజా, శ్రీ చంద్ర సిద్ధు యాదవ్, శ్రీ రాంధన్ లాంటివారితో నాయకులుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీలో సోషలిస్టు భావాలు అమలుచేయడానికి నిజాయితీగా పనిచేసిన నాయకులు వారు. ఎమర్జెన్సీ ప్రకటించినపుడు ఎమర్జెన్సీని వ్యతిరేకించిన వారిలో వీరు ముఖ్యులు. ఎమర్జెన్సీని వ్యతిరేకించినందుకు జైలులో పెట్టబడిన అతి కొద్దిమంది కాంగ్రెస్ నాయకులలో వారు ఒకరని మనవిచేస్తున్నాను. వారు జైలులో ఉన్న కాలంలోనే ఎమర్జెన్సీని వ్యతిరేకించే నాయకులతో, పార్టీలతో చర్చలు జరిపి జనతా పార్టీ నిర్మాణంలో వారు ప్రముఖపాత్ర వహించారు.

1983లో కన్యాకుమారి నుంచి ఢిల్లీవరకు పాదయాత్రచేసి మన దేశ ప్రజల దృష్టిని ఆకర్షించిన మహానాయకులు వారు. వారు 1984లో మినహా ఎనిమిది సార్లు పార్లమెంటుకు ఎన్నికైనటువంటి గొప్ప

పార్లమెంటేరియన్. ఇప్పుడే మన మిత్రులు శ్రీ సత్యనారాయణరావుగారు చెప్పినట్లు పార్లమెంట్‌లో వారు మాట్లాడుతున్నప్పుడు చాలామంది పార్లమెంటు సభ్యులు సభ వెలుపల ఉండి కూడా లోపలకు వచ్చి పార్లమెంట్‌లో వారి ప్రసంగాలను చాలా శ్రద్ధగా వినేవారని వారి స్నేహితులు చెప్పేవారు.

వారు చాలా స్వల్పకాలం భారత ప్రధాన మంత్రిగా పనిచేశారు. వారు 5 సంవత్సరాలు భారత ప్రధానిగా పనిచేసినట్లయితే భారత ప్రజలలో చెరగని ముద్ర వేసేవారని వారి సన్నిహితులు, తెలిసినవారు చెబుతున్నారు. ఎనభై సంవత్సరాల వారి జీవిత కాలంలో యాభై మూడు సంవత్సరాల రాజకీయాలలో ఉండి పేద ప్రజానీకానికి, తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి అలుపెరగని నాయకునిగా పనిచేసిన మాజీ ప్రధాని చంద్రశేఖర్‌గారి మృతిపట్ల తీవ్రమైన బాధను, విచారాన్ని వ్యక్తపరుస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనశ్శాంతి కలగాలని కోరుకుంటూ, ఈ తీర్మానాన్ని బలపరచే అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి(హన్మకొండ): అధ్యక్షా, చంద్రశేఖర్‌గారి నాయకత్వంలో నేను కూడా ఒక సభ్యునిగా, పార్టీలో వారి అనుయాయునిగా, బాధ్యతగల కార్యకర్తగా నాకున్న అనుభవాన్ని ముఖ్యంగా ఒక అంశాన్ని ఈ సభ దృష్టికి తీసుకరాదలచుకున్నాను. అన్ని రాజకీయపార్టీలు అధికారంకొరకు పోటీలు పడుతున్న ఈ సమయంలో ఆయనకున్న ఒక ఆదర్శం గురించి చెపుతాను. జనతా పార్టీ అధికారంలో వచ్చినపుడు మొరార్జీ దేశాయ్‌గారు ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. జనతాపార్టీ భాగస్వామ్య పార్టీలైన అనేక పార్టీలవారు మంత్రి పదవుల్లో మాకు ఇన్ని స్థానాలు కావాలని పోటీపడుతున్న రోజుల్లో చంద్రశేఖర్‌గారు అధికారం ముఖ్యం కాదు, ఆర్గనైజేషన్ ముఖ్యమని, ఆర్గనైజేషన్ లేకుండా ఏ అధికారం కూడా ఎల్లకాలం కొనసాగదని, ఏ ఉద్యమం సఫలీకృతం కాజాలదని నిర్మొహమాటంగా చెప్పి మంత్రి పదవులు ఆశించకుండా, మంత్రివర్గంలో చేరకుండా ఉన్నారు. అలా అధికారానికి దూరంగా ఉన్న వ్యక్తులు ఇద్దరే ఇద్దరు. ఒకరు నానాజీ దేశ్‌ముఖ్ గారు, ఇంకొకరు శ్రీ చంద్రశేఖర్‌గారు. అధికారం వచ్చింది కరెక్టే గానీ, ఈ అధికారం నిలిచేది ఎట్లా, పార్టీ కోరుకున్న అంశాలు సాధించేదెట్లా, ప్రజల మన వెంట వచ్చేదెట్లా అని ఆలోచించి ఆర్గనైజేషన్ కొరకు ఉండాలి కావున నేను మంత్రివర్గంలో చేరనని చెప్పినవారు వారిద్దరే. వారు నానాజీ దేశ్‌ముఖ్ గారు, చంద్రశేఖర్‌గారు. వారు చేసిన పోరాటాలలో నేను కూడా ఒక కార్యకర్తగా ఉన్నాను. శ్రీ నాయని నర్సింహారెడ్డిగారు కూడా అప్పుడు కార్యకర్తగా ఉన్నారు. అప్పుడు శ్రీ కిషన్‌రెడ్డిగారు బాగా యువకులు. ఈనాడు అన్ని రాజకీయపార్టీలు ఈ విషయాన్ని గుర్తించాలి. మిత్రులు శ్రీ నోముల నర్సింహయ్యగారు చెప్పిన మాటను మరలా చెబుతున్నాను. అధికార అందలంమీద ఉన్నవానికి వంధిమాగధులుగా, వారు చెప్పినదానికి అవుననకుండా, నిజానిజాలను గుర్తించి, మెరిట్స్ అండ్ డీమెరిట్స్‌ను విమర్శించే విచక్షణా జ్ఞానాన్ని శ్రీ చంద్రశేఖర్‌గారి నుంచి మనం నేర్చుకోవాలని కోరుతూ, వారి మరణానికి సంతాపం తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, మాజీ ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌గారి మృతి చాలా తీరని లోటు. ఈ రోజు ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తూ కొన్ని మాటలు చెబుతాను. ఆయన అసలు సిసలైన ప్రజాస్వామ్యవాది, లౌకికవాది, సమాజవాది. జాతికొరకు సంపూర్ణమైన దేశభక్తి కలిగిన నాయకుడాయన. ఈ సందర్భంగా సభ్యులందరు గుర్తు చేసినట్లుగా ఆయన అధ్యక్షునిగా ఉన్న జనతాపార్టీ సభ్యునిగా నేను 1978లో అసెంబ్లీకి పోటీ చేయడం జరిగింది.

ఉ.11.00

ఆ తరువాత ఆయన గుణగణాల గురించి వారు నిర్వహించిన తీరును సభ్యులందరు తెలియచేశారు. ముఖ్యంగా ఆయన ఉద్యమ కర్త, పోరాట నిర్మాణం కొరకు అహోరాత్రులు కృషి చేసినటువంటి వ్యక్తి. దీనితోబాటు అభ్యున్నతితోబాటు విలువలతో కూడినటువంటి రాజకీయాల కొరకు తపించినటువంటి వ్యక్తి. ఆ విధంగా సమాజాన్ని ,దేశాన్ని ,రాజకీయాలను, వివిధ రకాలుగా, వారి జీవితకాలంలో ప్రభావితం చేసినటువంటి మహోన్నతవ్యక్తి అని చెప్పి నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఆయన ప్రవర్తనశైలి, మృదుభాషి, సౌమ్యుడు, నిరాడంబరుడు అనే దానికి సంకేతం ఒక్క మాటలో. 1996లో నేను వారికి టెలిఫోను చేసి నేను ఢిల్లీ సందర్శించడానికి వచ్చాను. మీబోండి ఆశ్రమం వచ్చి మీరు చేస్తున్నటువంటి కార్యక్రమం, మీతో కొన్ని గంటలు గడపాలని చెప్పి నేను నాఅభిమతాన్ని తెలియపర్చినాను. ఆయన వెంటనే అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతోబాటు ఆశ్రమం దగ్గర నా కొరకు ఎదురు చూస్తూ నన్ను చాలా ఆదరంగా ప్రేమతోటి ఆహ్వానిస్తూ ఆయన స్వయంగా కారులో కూర్చొపెట్టుకొని వివరంగా ఈ ఆశ్రమం ఎందుకొరకు ఏర్పాటు చేయబడింది, ఏమి చేస్తున్నామో ఒకటి, రెండు గంటలు ఆశ్రమం చుట్టూ తిప్పి, మాట్లాడడంతోబాటు రాజకీయ విలువలు దిగజారిపోతున్న పరిస్థితుల గురించి, మన కర్తవ్యాన్ని గురించి ప్రబోధంచేస్తూ స్ఫూర్తి కల్గించినటువంటి మహావ్యక్తిగా గుర్తు చేసుకుంటూ ఆయన లేనిలోటుతోబాటు ఆయన మృతికి నిజమైన నివాళి అర్పించడానికి ఆయన ఆశయాలు ఆలోచనలు, సమాజం కొరకు ఆయన తపించినటువంటి తీరును మనం గమనంలో ఉంచుకొని ఆయనకు నివాళులు అర్పించడమే ముఖ్యమని చెప్పి నేను భావిస్తూ ఆయన మృతికి నా సంతాపాన్ని కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియచేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ ఇ.రాజేందర్(కమలాపూర్): అధ్యక్షా, నేను విద్యార్థి రాజకీయాలలో ఉన్న సందర్భంలో ఎమర్జన్సీ ఎత్తివేసిన తరువాత వారి సభల్లో విన్నటువంటి భాగ్యం ఆ నాడు మాకు కూడా కల్గింది. వారు గొప్ప మానవతావాది అంటే ఒక మనిషి మరొక మనిషిని ఒక జాతి మరొక జాతిని పీడించే సాంఘిక ధర్మం నడవనీయకూడదని చెప్పి మాట్లాడినటువంటి గొప్ప వ్యక్తి చంద్రశేఖర్‌గారు. అదే విధంగా వారు ఎంత ప్రజాస్వామ్యవాది అంటే ఎమర్జన్సీ పెట్టినప్పుడు, ఈ ప్రజాస్వామ్యం ప్రజల కోసం అయినప్పుడు ప్రజల కోసం ఆచరించబడుతున్నప్పుడు వంద పూవులు పూయాలి వెయ్యి ఆలోచనలు సందర్శించాలి అని చెప్పిన గొప్ప వ్యక్తి చంద్రశేఖర్‌గారు. వారు మాట్లాడుతూ ఈ రాజ్యాంగంలో ఏదైతే రాసుకున్నామో development with equal distribution అని దానిని ఆచరించాలి అంటే దానిని అమలుచేసి అచంచల ప్రజానీకానికి ఆకలి కేకలు లేని నవభారతం నిర్మాంచాలని కలలు కన్నారు. కాబట్టే అనాడు రాజభరణాలు రద్దు, బ్యాంకుల జాతీయకరణను వారు చేసినారు. నిజంగా ఇవాళ వారికి నివాళులు అర్పించాలంటే వారి ఆశయాలను కొనసాగించాలి. ఇవాళ రాజకీయ పార్టీలు కాని, ప్రభుత్వాలు కాని ఇవాళ మనం చేస్తున్న ప్రయివేటీకరణ పేరిట పెద్దలు, పేదలు మధ్య అంతరం పెరిగిపోతున్న సంధర్మంలో చాలా మంది అంటే ప్రయివేటీకరణ పొందే వాళ్లు, దానిని ఆచరించే వాళ్లు, ఇవాళ అంటున్నారు సమాజం మాత్రమే, సమానత్వం మాత్రమే ఈ దేశానికి దిక్కు అని చెబుతున్న సందర్భంలో development with equal distribution తప్పకుండా దానిని ఆచరించాలి, దానిని గుణపాఠంగా తీసుకోవాలని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా నేను ఒక రోజు ఢిల్లీలో ఉన్నప్పుడు మా పార్లమెంటరీ బృందం తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోసం, తన అభిప్రాయం కోసం పోయినప్పుడు కేవలం తెలంగాణా ఏర్పాటు ఎందుకు అని ఒక లెటరు మాత్రమే కాకుండా, చిన్న రాష్ట్రాలు ఏర్పాటు మాత్రమే ఈ దేశాభివృద్ధికి కారణం అవుతుందని చెప్పడమే కాకుండా వారు ఎందుకు ఇవ్వాలి,

మొత్తం హిస్టరీ వ్రాసి ఆ నాడు తెలంగాణా రాష్ట్రం కోసం వారు ఆశ్వీరదించిన రోజులు మా ఎంపిల బృందం మాట్లాడుకున్నప్పుడు మేము చాలా విస్మయం చెందాము. అందుకనే ఇవాళ వారికి తెలంగాణా రాష్ట్ర సమితి నివాళులు అర్పించడమే కాకుండా తప్పకుండా వారి ఆశయాలు నెరవేర్చాలని చెప్పి, వారి ఆశయాలు కొనసాగించాలనిచెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

MR. SPEAKER: This House places on record its deep sense of sorrow at the demise of Sri Chandra Shekhar , former Prime Minister of India and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Chandra Sekhar was born on 1st July, 1927 at Ibrahimpatty Village, Balia District of Uttar Pradesh state. He got his M.A. Degree in Political Science from Allahabad University. During his student days, he was attracted towards politics. He imbibed socialist ideology from Sri Acharya Narendra Deo, the eminent socialist Leader of those days.

He was elected to Rajya Sabha in 1962. Later, he was elected to Lok Sabha in 1977,1980, 1989, 1991, 1996, 1998, 1999 and 2004 from Balia Constituency of Uttar Pradesh. He served as a National President of Janata Party during 1977-1978. His Padayaatra from Kanyakumari to Rajghat, New Delhi of about 4260 Kms., distance, was truly historical.

He served as a Prime Minister of India during 1990 -1991. He was known for his commitment towards socialism and parliamentary values.

He passed away on 8th July, 2007 at the age of 80 years.

Let us observe silence for two minutes as a mark of respect to the departed soul.

(The House then observed silence nem con for two minutes)

MR. SPEAKER : The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e., Wednesday, the 17th July, 2007.

(The House then adjourned at 11.07 am)